## పుస్తక ప్రదర్శన ప్రారంభం



పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తున్న చైర్మన్

**ఖమ్మం గాంధీచౌక్ :** జిల్లా కేంద్రంలోని పెవిలియన్ గ్రౌండ్ వద్ద జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లికేషన్స్ పుస్తక ప్రదర్శనను సోమవారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ పబ్లిషింగ్ మేనేజర్ రేగళ్ల వీరబాబు మాట్లాడుతూ చరిత్ర, విద్య, వ్యక్తిత్వ వికాసంతో పాటు ఇతర అన్ని రంగాలకు సంబంధించి పుస్తకాలను డిస్కౌంట్ ధరల్లో విక్రయిస్తున్నట్లు తెలిపారు. డిగ్రీ కాలేజీ అధ్యాపకురాలు పోట్ల కృష్ణవేణి, అసిస్టెంట్ ప్రొఫెసర్ జూపూడి మార్జియానా, గ్రంథాలయ కార్యదర్శి ఎ.మంజువాణి, సిబ్బంది ఎ.కనకవెల్లి, భాస్కర్‌రావు, వి.అఖిల్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం జిల్లా వార్తలు.. వే2న్యూస్‌లో. డౌన్లోడ్
way2news
#IndiaReadsWay2News

### ఖమ్మం: యువత పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

తెలంగాణ పబ్లికేషన్స్ వారు పెవిలియన్ గ్రౌండ్ వద్ద గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమ మహేశ్వర రావు ప్రారంభించారు. యువత సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ పుస్తక పఠనాన్ని పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిగ్రీ ఉమెన్స్ కాలేజీ వృక్ష శాస్త్ర అధ్యాపకురాలు పోట్ల కృష్ణవేణి, తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ జూపూడి మార్జియానా పాల్గొన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన



టీ మీడియా, నవంబర్ 7, ఖమ్మం : తెలంగాణ పబ్లికేషన్స్ వారు పెవిలియన్ గ్రౌండ్ దగ్గర జిల్లా కేంద్ర గ్రంథాలయ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పుస్తక ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమ మహేశ్వర రావు , డిగ్రీ ఉమెన్స్ కాలేజీ వృక్ష శాస్త్ర అధ్యాపకురాలు పోట్ల కృష్ణవేణి మరియు తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ జూపూడి మార్జియానా లతో కలిసి ప్రారంభించారు . ఈ సందర్భంగా తెలంగాణ పబ్లిషింగ్ మేనేజర్ రేగళ్ల వీరబాబు మాట్లాడుతూ చరిత్ర , విద్య , వ్యక్తిత్వ వికాసం , బాలల సాహిత్యం , డిక్షనరీ బుక్స్ , నవలలు , ఆరోగ్యం , జీవిత చరిత్రలు, జర్నలిజం బుక్స్ , ఇంతేకాకుండా పోటీ పరీక్షలు అరుదైన పుస్తకాలు ప్రత్యేకమైన డిస్కౌంట్ తో లభించును అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సెక్రటరీ ఎ. మంజు వాణి మరియు గ్రంథాలయ సిబ్బంది ఎ. కనకవేల్లి , భాస్కర్ రావు , వి.అఖిల్ , సుమన్ తదితరులు పాల్గొన్నారు .

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అమూల్యమైంది : కలెక్టర్



**ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు చాలా అమూల్యమైందని, 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులందరూ ఓటరుగా నమోదై తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. బుధవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఓటరు నమోదు, ఆవశ్యకతపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువ ఓటర్లను ఉద్దేశించి కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకుని ఓటు హక్కు పొందాలన్నారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగ హక్కులతో పాటు విధులు, బాధ్యతలను కల్పించిందని అందులో ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని ఆయన తెలిపారు. ఓటరు నిర్భాయం గా ఎటువంటి ఒత్తిళ్లు, ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదయ్యేందుకు ఎన్నికల సంఘం స్వీప్, ఓటరు అక్షరాస్యత కార్యక్రమాల ద్వారా ఓటరు అవగాహన చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఓటరు జాబితా సవరణ నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని ఓటరు హెల్ప్ డెస్క్, ఆన్‌లైన్ ద్వారా ఓటరుగా నమోదయ్యే సౌలభ్యం కల్పించిందని, సంబంధిత యాప్‌లలో, వెబ్‌సైట్‌ల ద్వారా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కళాశాల ఆవరణలో ఆడిటోరియం నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థుల సంఖ్య, విద్యా బోధన అంశాలను కలెక్టర్ పరిశీలించారు. పోటీతత్వంతో నిర్దేశించుకున్న లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ఇంటర్ విద్యార్థినులు సైతం వచ్చే ఏడాదిలో మీకు ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా రెండు తరగతి గదులు ఆవశ్యకతను తెలియజేయడం తో ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో స్వీప్ నో డల్ అధికారి కొండపల్లి శ్రీరాం, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా।। జి.పద్మావతి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శారద, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం: కలెక్టర్

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధమని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం ఓటరు నమోదు, ఆవశ్యకతపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులందరూ ఓటరుగా నమోదై తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల సంఘం స్వీప్, ఓటరు అక్షరాస్యత కార్యక్రమాల ద్వారా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తోందని చెప్పారు. కళాశాల ఆవరణలోని ఆడిటోరియం నిర్మాణ పనులకు కలెక్టర్ పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం పక్కనే ఉన్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థుల సంఖ్య, విద్యాబోధన అంశాలను కలెక్టర్ పరిశీలించారు. బాలికలతో మాట్లాడుతూ నిర్దేశించుకున్న లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. స్వీప్ నోడల్ అధికారి శ్రీరామ్, ప్రిన్సిపాల్స్ డాక్టర్ జి.పద్మావతి, శారద తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్

**ఓటుహక్కు ప్రాథమిక బాధ్యత: కమిషనర్..:** ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన ఓటు నమోదు అవగాహన సదస్సులో నగర కమిషనర్ ఆదర్శ్ సురభి ప్రసంగించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కు కలిగి ఉండటం ప్రాథమిక బాధ్యతన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్

# గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు క్లస్టర్ విధానం ఎంతో మేలు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి, నవంబర్ 10(నినాదం న్యూస్) :** గ్రామీణ ప్రాంతాల్లో కళాశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు క్లస్టర్ విధానం ఎంతో మేలని సంబంధిత కళాశాల ప్రిన్సిపల పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి పద్మావతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో గల కళాశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులు సైతం పట్టణాల్లో విద్యార్థులతో సమానావకాశాలు కల్పించాలనే ఉన్నతమైన లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా డిగ్రీ కళాశాలల్లో క్లస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ విధానంలో క్లస్టర్‌గా ఎంపికైన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అనుబంధ కళాశాలలైన నేలకొండపల్లి, ఇల్లందు, గార్ల, మరిపెడ, మణుగూరు కళాశాలల ప్రిన్సిపాళ్లతో మొదటి సమావేశాన్ని నిర్వహించారు. క్లస్టర్ సమావేశం లో చర్చించిన అంశాలు.. 6కళాశాలలు ఒక యూనిట్గా అన్ని సబ్జెక్టులకు నోట్స్ ను తయారు చేయడం , తద్వారా విద్యార్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకుల జ్ఞానాన్ని పంచుకోగలగడం,6 కళాశాలల అధ్యాపకులు ఉమ్మడిగా పిజి కోచింగ్ లను నిర్వహించడం, స్వంత భవనాలు లేని గార్ల, స్వంత లాబొరేటరీ సౌకర్యం లేని మరిపెడ వంటి కళాశాలలు గ్రంథాలయాన్ని, ల్యాబ్ సౌకర్యాలను మహిళా కళాశాలలో ఉమ్మడి వినియోగం, రెగ్యులర్ లెక్చరర్ల సేవలను అన్ని కళాశాలలు ఉమ్మడిగా వినియోగించుకోవడం(లెక్చరర్ ఎక్స్ఛేంజి ప్రోగ్రామ్) మొదలయిన అనేక విష యాలను చర్చించారు. భవిష్యత్లో ఆరు కళాశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థు లు అన్ని వనరులను సమానంగా వినియోగించుకునే దిశలో పనిచేయాలని తీర్మా నించుకున్నారు. సమావేశంలో నేలకొండపల్లి ప్రిన్సిపాల్ డా. ఏ. పరంజ్యోతి, మరిపెడ ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ ఆర్. ప్రేమలత, గార్ల ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ నర్సమ్మ, ఇల్లందు ఇంఛార్జి ప్రిన్సిపాల్ కిరణ్, మణుగూరు ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్, మహిళా డిగ్రీ కళాశాల ఐక్యూఏసి రాకేష్ శ్రీరామ,అకాడమిక్ కోఆర్డినేటర్ డా. పి. రాజిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ హెచ్. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నినాదం — నిఖార్సైన జర్నలిజం
NINADAM MAIN - 11 Nov 2022 - Page 14



# మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలి

## రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



**ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ :** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. శనివారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి హాజరైన మంత్రి అజయ్‌కుమార్‌కు ఘన స్వాగతం పలికారు. నూతనంగా కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు కళాశాల ప్రస్తుత విద్యార్థులు అనవాయితీగా నిర్వహించే స్వాగతోత్సవ కార్యక్రమంలో మంత్రి అజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. మహిళలు చదువుకుని జ్ఞానంతో పాటు ధృతిని పొందుతూనే మహిళా సాధికారతను సాధించ గలరని సాధికారతతో పాటు ఆత్మస్థైర్యాన్ని కూడా కలిగి ఉండాలని తెలిపారు. ప్రపంచంలో ప్రసిద్ధిగాంచిన భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయవతి, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతబెనార్జీ తదితర మహిళలను విద్యార్థినులు, మహిళలు స్ఫూర్తిగా తీసుకుని అన్ని రంగాలలో రాణించాలన్నారు. మహిళలు రాజకీయాల్లో ప్రవేశించి స్వాతంత్ర్యంగా ఎదిగినప్పుడే సమాజంలో లంచగొండితనం, వారసత్వ రాజకీయాల వంటి రుగ్మతలు తొలగుతాయన్నారు. 2021 నుంచి 2022 విద్యా సంవత్సరంలో వివిధ సబ్జెక్టుల్లో పిజి సీట్లు పొందిన విద్యార్థినులకు మంత్రి మెమెంటోలను అందజేశారు. అనంతరం కళాశాలకు పలువురు నిధి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. పద్మావతి, కార్పొరేటర్ రాంమోహన్‌రావు పాల్గొన్నారు.

# ఓటు విలువను,ప్రాధాన్యతను విద్యార్థినులకు సవివరంగా వివరించిన కలెక్టర్ గౌతమ్

ఖమ్మం కలక్టరేట్,నవంబర్9(జనంసాక్షి)
ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు చాలా అమూల్యమైనదని, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకు లందరు ఓటరుగా నమోదు అయి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఓటరు నమోదు, ఆవశ్యకతపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. యువ ఓటర్ల నుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకొని ఓటుహక్కు పొందాలన్నారు. భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగం హక్కులతో పాటు విధులు, బాధ్యతలను కల్పించిందని అందులో ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని ఆయన అన్నారు. ఓటరు నిర్భయంగా ఎటువంటి ఒత్తిళ్ళు, ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేందుకు ఎన్నికల సంఘం స్వీప్, ఓటరు అక్షరాస్యత కార్యక్రమాల ద్వారా ఓటరు అవగాహన చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని, ఓటరు జాబితా సవరణ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ఓటరు హెల్ప్ డెస్క్ ఆన్లైన్ ద్వారా ఓటరుగా నమోదు అయ్యే సౌలభ్యం కల్పించిందని, సంబంధిత యాప్ల లో, వెబ్సైట్ల ద్వారా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకో వచ్చని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కళాశాల ఆవరణలో ఆడిటోరియం నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థుల సంఖ్య, విద్యాబోధన అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు కలెక్టర్ సలహాలు చేశారు. పోటీతత్వంతో నిర్దేశించుకున్న లక్ష్య సాధనకు కృషి చేయాలని అన్నారు. ఇంటర్ విద్యార్థినిలు సైతం వచ్చే సంవత్సరంలో మీకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉటుందని ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. విద్యార్థినిల సంఖ్యకను గుణంగా రెండు తరగతి గదులు ఆవశ్యకతను ప్రిన్సిపల్ తెలియజేయడంతో ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.స్వీప్ నోడల్ అధికారి



శ్రీరామ్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జి.పద్మావతి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శారద, అధ్యాపకులు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

నవతెలంగాణ



## ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు

**నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు విద్యార్థులందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.పద్మావతి, అధ్యాపక బృందం కలిసి మంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ మహిళలు చదువుకొని జ్ఞానంతో పాటు ధృతిని పొందితేనే ' మహిళా సాధికారత "ను సాధించగలరని, సాధికారతతో పాటు ఆత్మస్థైర్యాన్ని కూడా కలిగి ఉండాలన్నారు. 21-22 విద్యా సంవత్సరంలో వివిధ సబ్జెక్టులలో పిజి సీట్లు పొందిన విద్యార్థులకు మెమొంటోలను మంత్రి పువ్వాడ అందజేశారు. అనంతరం నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ విద్యార్థినులు విద్యతోపాటు అన్ని రంగాల్లోను రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్లు రామ్మోహన్‌రావు, కర్నాటి కృష్ణ, కన్నం ప్రసన్నకృష్ణ, గజ్జల వెంకన్న, ప్రభుత్వ మహిళ కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు,

Date: 20/11/2022, Edition: KHAMMAM, Page: 2
Source : https://epaper.navatelangana.com/

# పేదల కోసమే బస్తీ దవాఖానలు



బస్తీ దవాఖానాలో మందులను పరిశీలిస్తున్న మంత్రి పువ్వాడ



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

డ్రైన్ల నిర్మాణానికి ప్రతి డివిజన్‌లో రూ.లక్షలతో పనులు చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, కమిషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్లు పల్లెబోయిన భారతి, పబ్లిక్‌హెల్త్ ఈఈ రంజిత్, డీఈ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

### మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి : మంత్రి అజయ్‌కుమార్

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్19 : మహిళలు ఆత్మస్థైర్యంతో ముందు సాగాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. శనివారం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచంలో ప్రసిద్ధిగాంచిన మహిళలను నేటి విద్యార్థినులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మహిళలు రాజకీయాల్లో రాణించాలని ఆకాంక్షించారు. 2021-22 విద్యా సంవత్సరంలో వివిధ సబ్జెక్ట్‌ల్లో పీజీ సీట్లు సాధించిన విద్యార్థినులకు మంత్రి అజయ్ జ్ఞాపికలు అందజేశారు. మేయర్ నీరజ మాట్లాడుతూ విద్యార్థినులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఐబీఎం సీనియర్ అనలిస్ట్ ప్రతాపనేని నవీన్ మహిళా డిగ్రీ కళాశాలకు సోషల్ రెస్పాన్సిబులిటీ కింద 2020-21 విద్యాసంవత్సరానికి రూ.3.70 లక్షలు, 2021-22 విద్యాసంవత్సరానికి రూ.4 లక్షలను కళాశాల ప్రిన్సిపాల్‌కు అందజేశారు. జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు కళాశాల వేదికపై మ్యాజిక్ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం విద్యార్థినులు నృత్యాలతో అలరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జీ పద్మావతి, అధ్యాపకులు పాల్గొన్నారు.





## మిషన్ భగీరథపై హిమ సమీర విస్తృత ఉపన్యాసం

ఖమ్మం అర్బన్,నవంబర్ 23 (జనంసాక్షి)

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి రక్షిత మంచినీటిని అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 2016లో ప్రారంభించిన మిషన్ భగీరథ పై రూరల్ వాటర్ సప్లై శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తున్న అతిమాముల హిమ సమీర మహిళా డిగ్రీ కళాశాలలో విస్తృత ఉపన్యాసం ఇచ్చారు సెమిస్టర్ సైన్స్ విద్యార్థులకు వారి వాటర్ రిసోర్స్ మేనేజ్మెంట్ సిలబస్ లో భాగమైన మిషన్ భగీరథ పథకాన్ని గురించి నా అనేక అద్భుతాలను, తమ గ్రామీణ నీటి సరఫరా విభాగంలోని ఇంజనీర్ల యొక్క కృషిని ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని తన విస్తృత ఉపన్యాసంలో ఆవిష్కరించారు వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జి పద్మావతి మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకాన్ని ఆవిష్కరించడం పై తెలంగాణ ప్రభుత్వ చిత్తశుద్ధి అభినందనీయమన్నారు. అనంతరం ప్రిన్సిపల్ వృక్ష శాస్త్ర అధ్యాపకులు పి కృష్ణవేణి మరియు విద్యార్థులు హిమ సమీరను ఘనంగా సత్కరించారు

జనంసాక్షి 24 Nov 2022 | Page 8
epaper.janamsakshi.org

ఈనాడు
epaper.eenadu.net



విద్యార్థులతో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. జి.పద్మావతి



ప్రియదర్శిని డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థినుల ప్రదర్శన



నేలకొండపల్లిలో విద్యార్థుల మానవహారం

## అవగాహనతో హెచ్ఐవీ దూరం

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: అవగాహనతో ఎయిడ్స్ వ్యాధిని దూరం చేయవచ్చని, విద్యార్థులు నిరక్షరాస్యులను చైతన్యం చేయాలని ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.పద్మావతి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం సందర్భంగా కళాశాలలో గురువారం ఎయిడ్స్‌వ్యతిరేక ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ అధికారి రామకుమారస్వామి, వైస్‌ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

**ప్రియదర్శినిలో..:** ఎయిడ్స్ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని ఖమ్మం ప్రియదర్శిని డిగ్రీ, పీజీ కళాశాల వైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు అన్నారు. కళాశాలలో విద్యార్థులకు ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించారు. అనంతరం పెవిలియన్ మైదానం నుంచి వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం క్రీడలు: నగరంలోని పలు కళాశాలల ఎన్ఎస్ఎస్ విభాగాలు ఎయిడ్స్ అవగాహన ర్యాలీలు నిర్వహించారు. గాయత్రి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ సునీల్ కుమార్, ఆర్జేసీ కళాశాలలో చైర్మన్ గుండాల కృష్ణ, కేఎండీసీలో చైర్మన్ ఉషాకిరణ్, టీఆర్ఎస్ డిగ్రీ కళాశాలలో టి.నాగేశ్వరావు ర్యాలీలను ప్రారంభించారు.

**కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, కామేపల్లి, న్యూస్‌టుడే:** నేలకొండపల్లిలో ఎన్ఎస్ఎస్, రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. పాలేరులోని నవోదయ విద్యాలయలో అవగాహన కల్పించారు. తిరుమలాయపాలెం, కామేపల్లి, నేలకొండపల్లిలో వైద్యులు ప్రదర్శన నిర్వహించారు.

Date : 02/12/2022 EditionName : TELANGANA( KHAMMAM ) PageNo : 04

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన దినోత్సవ ర్యాలీ






ఖమ్మంటౌన్,డిసెంబర్01(జనంసాక్షి)
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా కళాశాల నుంచి పెవిలియన్ గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జి. పద్మావతి గారు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మార్థియానా మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి గురించి నిరక్షరాస్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ రామ కుమారస్వామి గారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు గారు, ఐక్యూఎ సి కోఆర్డినేటర్ శ్రీ రాకేష్ గారు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా కళాశాల నుంచి పెవిలియన్ గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జి. పద్మావతి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మార్థియానా మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి గురించి నిరక్షరాస్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ రామ కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావ ఐక్యూఎ సి కోఆర్డినేటర్ రాకేష్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయ డెయిరీని సందర్శించిన ఉమెన్స్ కళాశాల విద్యార్థినులు

**ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ :** ఖమ్మం నగరంలోని విజయ డెయిరీని సోమవారం ఫీల్డ్‌ట్రిప్పులో భాగంగా ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు, జంతుశాస్త్రం, రసాయనశాస్త్రం, భౌతికశాస్త్రం, గణిత శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో సందర్శించారు. విద్యార్థినులు పలు విషయాలు, పాలను సేకరించడం, ప్రాసెసింగ్ క్వాలిటీ కంట్రోల్, ప్యాకెట్ తయారీ వంటి పలు అంశాలను విజయ డెయిరీ మేనేజ్‌మెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. పాలలో వెన్నశాతం ఎంత ఉందో వివరంగా తెలుసుకున్నారు. ఈ ఫీల్డ్‌ట్రిప్పును ప్రిన్సిపాల్ డా॥ జి. పద్మావతి ప్రారంభించారు. కార్యక్రమంలో రసాయన శాస్త్ర ఆచార్యులు రాకేష్, జంతుశాస్త్ర ఉపన్యాసకులు శ్రీరామకుమార్ స్వామి, భౌతికశాస్త్ర ఉపన్యాసకులు ప్రవీణ్, గణితశాస్త్ర ఆచార్యులు నర్సింహారావు, వృక్షశాస్త్ర ఉపన్యాసకులు కృష్ణవేణి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలకు 'స్వయం ప్రతిపత్తి'..!

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే

ఖమ్మంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు త్వరలోనే స్వయం ప్రతిపత్తి(అటానమస్) లభించే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. నూతన మార్గదర్శకాలు అందిన వెంటనే ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఉమ్మడి జిల్లాలో ఇప్పటివరకు ఖమ్మం ఎస్‌ఆర్‌బీజీఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మాత్రమే స్వయం ప్రతిపత్తి ఉంది. ఇప్పుడు రెండో కళాశాలగా మహిళా కళాశాలకు ఈ ఘనత దక్కనుంది. న్యాక్-ఏ గ్రేడ్ కలిగిన సత్తుపల్లి, పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు కూడా స్వయం ప్రతిపత్తి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.



### ఉమ్మడి జిల్లాలో ఏకైక..

మహిళలకు ఉన్నత విద్య అందించాలనే లక్ష్యంతో 1965లో పర్సా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రైవేటు రంగంలో కళాశాలను ఏర్పాటు చేశారు. 1976లో నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు హయాంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలగా రూపు దాల్చింది. గుట్టలబజారులోని ఆంధ్రా బాలికల పాఠశాల ప్రాంగణం నుంచి గాంధీచౌక్‌లోని ఆర్‌అండ్‌బీకి చెందిన 4.50 ఎకరాల స్థలంలోకి మార్చి పక్కా భవనాలు నిర్మించారు. ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఏకైక మహిళా కళాశాలగా దీనికి ప్రత్యేక గుర్తింపు ఉంది. డిగ్రీ, పీజీ కలిపి మొత్తం 1000 మంది పేద విద్యార్థినులు ఇక్కడ చదువుకుంటున్నారు. భద్రాద్రి జిల్లాలోని చర్ల, భద్రాచలం, గుండాల లాంటి మారుమూల ప్రాంతాలకు చెందిన బాలికలు సైతం ఇక్కడకు వచ్చి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. ప్రత్యేక కోర్సులు, సౌకర్యాలు ఇటీవల ఓటరు అవగాహన సదస్సు సందర్భంగా కళాశాలను సందర్శించిన రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ కళాశాలలో విద్యార్థినులతో మాట్లాడి ప్రశంసించటం విశేషం.

#### ఎన్నెన్నో ప్రత్యేకతలు

- మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో సాధారణ, ప్రత్యేక కోర్సులున్నాయి.
- సువిశాల తరగతి గదులు, అధునాతన పరికరాలతో కూడిన ప్రయోగ శాలలున్నాయి.
- ఆర్ట్స్, సైన్స్ విద్యార్థులకు వేర్వేరుగా అతిపెద్ద కంప్యూటర్ ల్యాబ్‌లు.
- ఉచిత విద్య, ఉచిత హాస్టల్ సౌకర్యం.
- ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ ద్వారా సామాజిక కార్యక్రమాల నిర్వహణ.
- అతిపెద్ద గ్రంథాలయం, డిజిటల్ స్మార్ట్‌బోర్డు ద్వారా ఆధునిక విద్యా బోధన ఇంకా మరెన్నో విశేషాలు సొంతం చేసుకుంది.

### మంజూరులో కొంత జాప్యం

2018 జులైలో ఈ కళాశాలకు న్యాక్-ఏ గ్రేడ్ లభించింది. ఆ ఏడాదిలోనే స్వయం ప్రతిపత్తి కోసం ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీ ఏర్పాటు, ప్రతిపాదనల విషయంలో కొంత జాప్యం జరిగింది. ఈలోగా 2020లో కరోనా ఆంక్షల కారణంగా లాక్‌డౌన్ విధించిన విషయం తెలిసిందే. తాజాగా వర్చువల్ తనిఖీ పూర్తయిన వెంటనే, యూజీసీ కొత్త మార్గదర్శకాలను అనుసరించి స్వయం ప్రతిపత్తి ప్రకటించేందుకు అన్ని చర్యలు తీసుకున్నారు.

"మా కళాశాలకు స్వయం ప్రతిపత్తి వచ్చే అంశానికి సంబంధించి ప్రక్రియ పూర్తయ్యింది. మరో 15 రోజుల్లో ఉత్తర్వులు రానున్నాయి. కళాశాలలోని వసతులు, ఇతర సౌకర్యాలు, విద్యార్థినులకు అందుతున్న ఉత్తమ బోధన తదితర అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకోనున్నారు."


-డాక్టర్ జి.పద్మావతి, ప్రిన్సిపల్

## అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి



[illegible]

# కమ్యూనికేషన్ స్కిల్స్‌పై దృష్టిసారించాలి : పద్మావతి



**ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ :** విద్యార్థినులు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై దృష్టిసారించి తాము ఎంచుకున్న రంగాలలో తమదైన శైలిలో రాణించాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. పద్మావతి తెలిపారు. మంగళవారం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మంలో టిఎస్‌కెసి ఆధ్వర్యంలో హెచ్‌సిఎల్ టెక్‌బి వారు జాబ్‌ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ పద్మావతి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సాఫ్ట్‌వేర్ కంపెనీలో జాబ్ పొందాలంటే ప్రతి ఒక్కరూ కమ్యూనికేషన్ స్కిల్స్, అర్థమెటిక్ రీజనింగ్‌పై పట్టు సాధించాలన్నారు. ఆయా రంగాలపై దృష్టిసారించి అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సిఎల్ కంపెనీ కస్టర్ మేనేజర్ ఎ. రమేష్, టిఎస్‌కెసి కో ఆర్డినేటర్ కె. నర్సింహారావు, ఎఫ్‌టిఎం సిహెచ్ కవిత, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం పోట్ల కృష్ణవేణి, విద్యార్థినులు పాల్గొన్నారు.